క్లుప్తంగా

ఇంటి పన్నులు చెల్లించాలి



ఇంటి పన్ను వసూలు చేస్తున్న సిబ్బంది

తిరుమలగిరి(తుంగతుర్తి): తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు తమ ఇంటి పన్ను బకాయిలు, నల్లా బిల్లులు సకాలంలో చెల్లించాలని, చెల్లించనిచో ఇల్లు జప్తు చేస్తామని, నల్లా కనెక్షన్ తొలగిస్తామని తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ బిల్లులు వసూలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది మహేష్, సోంమల్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు : డీఎస్పీ

సూర్యాపేట క్రైం: లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, రేడియాలజిస్టులతో సోమవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాజేశఖర్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు వితరణ

తిరుమలగిరి(తుంగతుర్తి): తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన బూతం ఉమేష్ యాదవ్ సోమవారం స్థానిక మంలో క్రీడాకారులకు రూ.12 వేల విలువైన క్రీడా దుస్తులు, క్రికెట్ బ్యాట్లు అందజేశారు. కార్యక్రమంలో చింతకింది కిషోర్, వెంకన్న, మను, నవీన్, ప్రవీణ్, సాయి, ప్రశాంత్, వెంకటేష్, నవీన్, గణేష్, మహేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

అర్వపల్లి: బాలికలు పౌష్టికాహారంతోపాటు చిరుధాన్యాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అర్వపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ సూచించారు. సోమవారం అర్వపల్లి కేజీబీవీలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, సీహెచ్ఓ ఎల్. చరణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత, ఎస్ఓ నాగరాణి, ఏఎన్ఎంలు జ్యోతి, గిరిజ పాల్గొన్నారు.

సోమయ్య మృతికి సంతాపం

తిరుమలగిరి(తుంగతుర్తి): తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర సోమయ్య సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న వెంటనే వచ్చి సోమయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని సోమయ్య పాడె మోశారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న, సీహెచ్.పరమేష్, శ్రీను, సందీప్, పరశురాములు, ఉపేందర్ పాల్గొన్నారు.

రక్తహీనతపై అవగాహన

సూర్యాపేట టౌన్: ఎన్ఎస్ఎస్, ఐసీడీఎస్, డాక్టర్ల బృందంచే సోమవారం జిల్లా కేంద్రంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులకు రక్తహీనత, మాల్ న్యూట్రిషియన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.పార్వతి, డాక్టర్ సురేశ్ మాట్లాడుతూ రక్తహీనత వల్ల అనేక బలహీనతలు వస్తాయన్నారు. ఆకుకూరలు, బీట్ రూట్, తేలికపాటి, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, ప్రిన్సిపాల్ నర్సింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లింగస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఫార్మాసిస్ట్ పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన ఫరిహాకు సన్మానం



ఫరిహాను సన్మానిస్తున్న న్యాయవాదులు

చివ్వెంల: జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన పేట బార్ అసోసియేషన్ సభ్యురాలు ఎం డీ.ఫరిహాను సోమవారం అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో కళాజాతా

అర్వపల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కంటి వెలుగు కార్యక్రమంపై జాజిరెడ్డిగూడెంలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటాపాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీంలీడర్ మేడిపల్లి వేణు, సర్పంచ్ కుంభం ఉషారాణి, మొరిశెట్టి ఉపేందర్, కళాకారులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

అర్వపల్లి: 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించింది. జాజిరెడ్డిగూడేనికి చెందిన వంగూరి వెంకటేష్ భార్య నవ్యకు సోమవారం పురిటి నొప్పులు వస్తుండడంతో ప్రసూతికి తన తల్లిగారి ఊరైన నాగారం మండలం ఈటూరు నుంచి అంబులెన్స్‌లో సూర్యాపేటకు తీసుకెళ్తున్నారు. పర్సాయపల్లి సమీపంలోకి రాగానే నొప్పులు ఎక్కువై అంబులెన్స్‌లో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటీ అనిత, పైలెట్ శంకర్‌కు మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

తీరిన ఆట స్థలాల సమస్య

- జాజిరెడ్డిగూడెం మండలంలో ఎట్టకేలకు క్రీడా ప్రాంగణాలకు సేకరించిన స్థలాలు
- ప్రభుత్వ స్థలాలు లేనిచోట పాఠశాలల్లో నిర్మించాలని నిర్ణయం
- 30 మైదానాలకు ఇప్పటి వరకు నిర్మించింది రెండే..
- త్వరలో మిగతావాటి పనులు ప్రారంభం



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ (ఫైల్)



కోదూరులో నిర్మించిన క్రీడా ప్రాంగణం

అర్వపల్లి: తెలంగాణ క్రీడాప్రాంగణాల నిర్మాణాలకు ఎట్టకేలకు స్థల సమస్య తీరింది. ప్రభుత్వ స్థలాలు లేని చోట్ల ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోనే ప్రాంగణాలను నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు జాజిరెడ్డిగూడెం మండలంలో ప్రభుత్వ స్థలాలు లేని గ్రామాల్లో పాఠశాలల్లోనే స్థలాలను సేకరించారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

మండలంలో ఇలా..

జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామపంచాయతీల్లో 30 క్రీడా ప్రాంగణాలు నిర్మించాల్సి ఉండగా కేవలం కోదూరు, ఉయ్యాలవాడ గ్రామాల్లో మాత్రమే రెండు పూర్తి చేశారు. మిగిలిన చోట్ల స్థలాలు దొరక్క ఇంత వరకు నిర్మాణాలు జరగలేదు. కాగా అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్, తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్, కుంచమర్తి ప్రాథమిక పాఠశాల, రామన్నగూడెం పీఎస్, కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్, సూర్యనాయక్‌తండా పీఎస్, లోయపల్లి పీఎస్, జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లలో స్థలాలు కేటాయించారు. మిగిలిన బొల్లంపల్లి, వేల్పుచర్ల, కొమ్మాల, అడివెంల, పర్సాయపల్లి, నాణ్యతండా, కోమటిపల్లి గ్రామాలలో ప్రభుత్వ స్థలాల నందు క్రీడా ప్రాంగణాలను నిర్మించడానికి స్థలాలను ఎంపిక చేశారు. అయితే ఒక్కో ప్రాంగణాన్ని రూ.3.50 లక్షల నుంచి రూ.4లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. ఇందులో ముఖద్వారం, వాలీబాల్, కబడ్డీ కోర్టులు, వ్యాయామం, లాంగ్‌జంప్ సాధనకు సదుపాయాలు కల్పించనున్నారు.

రెండు ప్రాంగణాల నిర్మాణం చేపట్టాం



మండల వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించగా స్థలాల కొరతతో రెండే నిర్మించాం. 17 పంచాయతీలకు గాను మిగిలిన వాటిల్లో స్థలాల సమస్య ఇటీవల కొలిక్కి వచ్చింది. త్వరలో పనులు చేపడతాం.

– చిలుక ఉపేందర్, ఏపీఓ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్

ప్రభుత్వ స్థలాలు లేనిచోట పాఠశాలల్లో నిర్మిస్తాం



జాజిరెడ్డిగూడెం మండలంలో 17 గ్రామపంచాయతీలకు గాను రెండిటిలో నిర్మాణాలు జరిగాయి. మిగిలిన వాటిలో కొన్నింటికి ప్రభుత్వ పాఠశాలల్లో స్థలాలు సేకరించాం. నాలుగైదు రోజుల్లో క్రీడా ప్రాంగణాల పనులు ప్రారంభిస్తాం

– కతురోజు ఉమేష్, ఎంపీడీఓ

కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం



అర్వపల్లిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్



బతుకమ్మ, బోనాలు, పీర్లతో ఊరేగింపు

- తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి: బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలగమని.. కార్యకర్తలు ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం అర్వపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 50ఏళ్లగా జరగని అభివృద్ధిని తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసి చూపించామన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో పీర్లు, బతుకమ్మలు, బోనాలతో మెయిన్ రోడ్డు నుంచి దేవాలయం వరకు ఊరేగింపుగా వచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమ్మేళన కార్యక్రమాల జిల్లా ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రవంతి, పందిరి ఎర్రనర్సయ్య, మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ చైర్మన్ విద్యాసాగర్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

కొమ్మాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రారంభించారు. అలాగే గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు దేగల హరీష్, సంగు సంజీవరెడ్డి, వెన్నమల్ల ప్రభాకర్, పి.రాకేష్, జెక్కి యాదగిరి, కె.ఉదయ్, ఆరె అశోక్, ఎన్. సైదులు, విజయ్‌లతో పాటు కొంతమంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, శ్రీనివాస్, సత్తయ్య, వీరారెడ్డి, వీరభద్రం, ఉదయ్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



కుంటపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎస్ఏ.రజాక్

మద్దిరాల: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. సోమవారం మండలంలోని మామిండ్లమడవ, కుంటపల్లి గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.15లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం మామిండ్లమడవ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుడ్ల వెంకన్న, పార్టీ మామిండ్లమడవ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లు కళింగారెడ్డి, మల్లు ఉపేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పొన్నం వెంకన్న, కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు ఉమ, లలిత, బొడ్డు లక్ష్మయ్య, జలేందర్, మల్సూర్, ఆలకుంట్ల ఎల్లయ్య, గోల్కొండ మల్లేష్, రవి, కొంపెల్లి గణేష్, ఉప్పుల గంగయ్య, సరేందర్‌రెడ్డి, బుల్లి, శ్రీను, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సొసైటీ లక్ష్యం

తుంగతుర్తి: రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతు సేవా సహకార సొసైటీ పనిచేస్తోందని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. గడిచినా ఆరు నెలల్లో సొసైటి రైతులకు అవసరమైన యూరియా, విత్తనాలు అందించామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధ చేస్తామన్నారు. సొసైటీ గడిచిన ఆరు నెలల్లో రూ.8 కోట్లకు పైగా టర్నోవర్ సాధించిందని తెలిపారు. అర్హులైన రైతులందరికీ రూ.4కోట్లకు పైగా పంట రుణాలను అందించామన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, సీతఊ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి: తుంగతుర్తి మండల కేంద్రంలో ఏప్రిల్ 3న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సమ్మేళానానికి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, నాయకులు గుండగాని రాములు, పులుసు యాదగిరి, ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్, కటకం వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాహుల్ సభ్యత్వం రద్దుచేయడం అప్రజాస్వామికం



సూర్యాపేట : దీక్షలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

భానుపురి(సూర్యాపేట): రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామిక చర్య అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ఖండిస్తూ సోమవారం జిల్లాకేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జూడోయాత్ర ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి వస్తున్న ఆదరణకు చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేక పోతోందన్నారు. జాతి సంపదను అదానీకి దోచిపెడుతున్న విషయాన్ని రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో ప్రస్తావించి, విచారణకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని డిమాండ్ చేయడంతోనే ఆయనపై కక్షకట్టి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఈ దీక్షలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్, వెలుగు వెంకన్న, ముదిరెడ్డి రమణారెడ్డి, షఫీఉల్లా, గోదల రంగారెడ్డి, నామా ప్రవీణ్, ఫరూక్, స్వామినాయుడు, బంటు చొక్కయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌ను ఎదుర్కొలేకే అనర్హత వేటు

పెన్‌పహాడ్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఎదుర్కొలేకే ఆయన పార్లమెంట్ సభ్యత్వంపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసినట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెట్లముకుందాపురం, చిన సీతారాంతండా, పెద సీతారాంతండా గ్రామల్లో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, నామా ప్రవీణ్, వల్లాస్ దేవేందర్, సర్పంచ్ శోభారాణి, వాసా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, బాణోతు శంకర్, రమేష్, లఘుపతి పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్.. పేదలకు వరం



ఆయుష్మాన్ భారత్ నమోదును ప్రారంభిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

దురాజ్‌పల్లి(సూర్యాపేట): ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో ఆయుష్మాన్ భారత్ క్యాంప్‌ను ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు మన్మదరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

ఆత్మకూర్(ఎస్): పోటీ పరీక్షల పేపర్లు లీకేజీ చేస్తూ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేకపోతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ఆరోపించారు. సోమవారం మండలంలోని ఏపూరు గ్రామంలో నిర్వహించిన ఆయుష్మాన్ భారత్ ప్రత్యేక క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రూప్–1 పరీక్ష రాసిన వారందరికీ రూ.లక్ష పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు పొంది ఉచితంగా రూ.5 లక్షల వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి కిషన్, మండల పార్టీ అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, నవిలె లింగరాజు, పాటి కరుణాకర్ రెడ్డి, మాదగోని యాదగిరి, మన్మథరెడ్డి, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేస్తున్న అన్నెపర్తి జ్ఞానసుందర్

తుంగతుర్తి: మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలతో పాటు, మేరిమథర్, విద్యాభారతి పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 285 మంది విద్యార్థులకు సోమవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానసుందర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో కొండ నాగరాజు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులు పరీక్ష సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి గ్రంథాలయ చైర్మన్ గోపగని రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, కటకం వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చెరుకు సృజన, హెచ్ఎం కొండగడ్డుల యాకయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న దామోదర్‌రెడ్డి తదితరులు

నూతనకల్: ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకుంటూ మానసిక ప్రశాంతత పొందాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బిక్కుమళ్లలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు వారు వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ బొల్లెపల్లి అశోక్, రామసహాయం జనార్దన్‌రెడ్డి, అనూప్‌రెడ్డి, కప్పల రామ్మూర్తి, నాగం సుధాకర్‌రెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, మున్నా మల్లయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

మహాకుంభాభిషేకం ఉత్సవాలు ప్రారంభం



కొమ్మాల దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

అర్వపల్లి: మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో దాత గోళ్ల రమేష్–మమత దంపతులు సుమారు రూ.35లక్షల వ్యయంతో పునర్నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో సోమవారం మహాకుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరికిశోర్‌కుమార్ ఉత్సవాలకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను దాత రమేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, గంగదెరి శ్రీనివాస్, గోళ్ల వెంకటేశ్వర్లు, కుంట్ల గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రామకోటి, ఎంపీటీసీ బిక్కునాయక్, డాక్టర్ వెంకన్న, ఉపేందర్, ఉదయ్, రంజిత్, వీరభద్రం, కోమటిపల్లి సర్పంచ్ జాల నర్సయ్య, గోళ్ల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలను అరికట్టాలి

పెన్‌పహాడ్: అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్‌కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ..సైబర్ నేరాలను అరికట్టాలని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని దోసపహాడ్ గ్రామంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఫోన్ ద్వారా కొంత మంది వ్యక్తులు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ ఎకౌంట్, డెబిట్ కార్డు నంబర్ల సమాచారం అడిగితే తెలపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట షీ టీమ్ ఏఎస్ఐ పాండు నాయక్, హెడ్‌కానిస్టేబుల్ జాఫర్, ఎల్లారెడ్డి, శివరాం, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, పోలీసు సిబ్బంది ప్రవీణ్, యాసిన్, నాగేష్, కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్

సంక్షిప్త సమాచారం

ఐదు నామినేషన్లు ఉపసంహరణ

చివ్వెంల: ఈనెల 31న జరుగునున్న సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవులకు మొత్తంగా సోమవారం ఐదుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు గోండ్రాల అశోక్ మరోసారి అధ్యక్షుడిగా, కంచర్ల సతీష్‌కుమార్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు పోటీలో ఉండడంతో ఈ నెల 31న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి గూడూరు శ్రీనివాస్ తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

సూర్యాపేట టౌన్: పట్టణంలోని ఎస్ఎంటీ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగడాల ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పగడాల శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

నాగారం: పదో తరగతి విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణుడు శశికాంత్ అన్నారు. సోమవారం మండలంలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు పరీక్ష సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించే అంశంపై నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

ఆత్మకూర్(ఎస్): మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తేనే దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నెమ్మికల్లులో సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పురం మార్తమ్మ, వినోద, మంజుల, వెంకటమ్మ, భాగ్యమ్మ, మంగమ్మ, లలిత పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న కరుణ, నాగార్జునరెడ్డి


సూర్యాపేట రూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధులు మల్లు స్వరాజ్యం–వెంకటనర్సింహారెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె పాదూరి కరుణ సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వంద మంది విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, హెచ్ఎం వీరారెడ్డి, వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవానివీరమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

చివ్వెంల : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం సోమవారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులోని ఆలేటి అటం వరల్డ్ అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాదూరి కరుణ, పిడమర్తి వేణు, వెంకన్న, అనిల్, కిశోర్, ప్రభాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేయించుకోవాలి

నూతనకల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని పెద నెమిలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాటి రామస్వామి, ఎంపీడీఓ ఇందిరా, మండల వైద్యాధికారి కె.అశ్రితారెడ్డి, యాస ఎల్లారెడ్డి పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నాగారం పాఠశాలలో డిజిటల్ తరగతులు



డిజిటల్ క్లాస్‌కు హాజరైన విద్యార్థులు

నాగారం: నాగారంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం డిజిటల్ తరగతులు ప్రారంభమయ్యాయి. పలువురు విద్యార్థులు డిజిటల్ క్లాస్ విన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వర్దెల్లి మల్లయ్య మాట్లాడుతూ డిజిటల్ తరగతుల నిర్వహణకు పాఠశాల గ్రాంట్ నుంచి ప్రొజెక్టర్‌ను కొనుగోలు చేశామన్నారు. డిజిటల్ తరగతులతో విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రత్యక్ష అనుభవం, నైపుణ్యాభివృద్ధి, విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. మొబైల్ సహాయంతో సైన్స్, సోషల్, తెలుగు, గణితం, ఆంగ్ల పాఠ్యాంలు సులువుగా అర్థమయ్యే విధంగా డిజిటల్ తరగతులను బోధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంటకమల్లు, వీరేష్, రవీనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు చెక్ పెట్టేలా..



బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది

జాతీయ రహదారులపై సరైన సూచిక బోర్డులు లేకపోవడం, వేగ నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా సోమవారం సూర్యాపేట పట్టణ పరిధిలోని హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట టౌన్ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో టౌన్, ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు.

– సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, సూర్యాపేట